# వేతన సవరణ ఉత్తర్వులు - 2010 వేతన స్కేళ్ళు

- పి. పాండురంగ వరప్రసాదరావు

**9వ** వేతన సవరణ సంఘ కమిషనర్ సి.ఎస్.రావు చేసిన సిఫార్సుల మేరకు ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.52, తేది 25-02-2010 ద్వారా వేతన స్థిరీకరణ జరుపుకోవడానికి ఉత్తర్వులు జారీ చేసింది. కరువు భత్యం, ఇంటి అద్దె, నగర పరిహారభత్యం, అప్రయత్న పదోన్నతి పథకం, పెన్షనర్లకు సంబంధించిన ఉత్తర్వులు ఇంకను వెలువడవలసియున్నది.

**మాస్టర్ స్కేలు :**

1-7-2008 నాటి మూల వేతనానికి ఆనాటి కరువుభత్యం 42.39% విలీనం చేసి, దానికి 27% వేతన సవరణ ప్రయోజనాన్ని కలిపి (Fitment) కొత్త స్కేళ్లలో మూల వేతనాన్ని నిర్ణయించాలని వేతన సవరణ సంఘం ప్రతిపాదించింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంయుక్త కార్యాచరణ సమితి చేసిన ఆందోళన ఫలితంగా ముఖ్యమంత్రి కె. రోశయ్య జె.ఎ.సి.ని చర్చలకు ఆహ్వానించారు. చర్చలలో జరిగిన ఒప్పందం మేరకు వేతన సవరణ ప్రయోజనం 39%గా నిర్ణయింపబడింది.కావున తదనుగుణంగా వేతన నిర్ణయం జరుగుతుందని ఈ ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది. వేతన సవరణ సంఘం ప్రతిపాదించిన మాస్టర్ స్కేలును యధాతథంగా ప్రభుత్వం ఆమోదించింది.

**6700-200-7300-220-7960-240-8680-260-9460-280-10300-300-11200-330-12190-360-13270-390-14440-420-15700-450-17050-490-18520-530-20110-570-21820-610-23650-650-25600-700-27700-750-29950-800-32350-850-34900-900-37600-970-40510-1040-43630-1110-46960-1200-51760-1300-55660(80).**

గత పే స్కేళ్ళలోని 32 గ్రేడ్‌లు యధావిధిగా కొనసాగుతాయి. వాటిలో ఏ విధమైన మార్పులు చేయలేదు. షెడ్యూల్-Iలో సూచించిన విధంగా పాత స్కేళ్లకు బదులు కొత్త స్కేళ్ళు అమలులోనికి వస్తాయి. అయితే వివిధ శాఖలకు సంబంధించి కొన్ని ప్రత్యేక కారణాల వలన కొన్ని క్యాడర్లకు సంబంధిత స్కేలుకు బదులుగా వేరొక స్కేలు నిర్ణయించడమైనది. ఆయా శాఖలకు సంబంధించి వివిధ కేడర్ల స్కేళ్ళు షెడ్యూల్-IIలో పొందుపరచబడి వున్నవి. షెడ్యూల్-Iలోని సంబంధిత స్కేలుకు షెడ్యూల్-IIలోని స్కేలుకు తేడా ఉన్నట్లయితే షెడ్యూల్-IIలో ఉన్న స్కేలు మాత్రమే వర్తిస్తుంది.

**కొత్త స్కేళ్ళ అమలు :**

2010 పేస్కేళ్ళు 1-7-2008 అమలులోకి వస్తాయి. ఆర్థిక ప్రయోజనం 1-2-2010 నుండి మాత్రమే అనుమతించబడుతుంది. ఫిబ్రవరి 2010 సంబంధించిన బకాయి జి.పి.ఎఫ్.లో జమ చేయవలెను. జి.పి.ఎఫ్. ఖాతాలు లేనివారి బకాయి కంపల్సరీ సేవింగ్స్ ఫండ్‌లో జమ చేయవలెను. కొత్తవేతనాన్ని మార్చి 2010 నుంచి నగదు రూపంలో చెల్లించవలెను. 1-11-2008 నుండి 31-01-2010 వరకు చెల్లించిన మధ్యంతర భృతి రికవరీ చేయబడదు. 1-2-2010 నుంచి చెల్లించిన మధ్యంతర భృతి కొత్త వేతనస్కేళ్ళలో నిర్ణయించబడిన వేతనం నుండి మినహాయించబడుతుంది.

**వేతన స్కేళ్ళ వర్తింపు :**

ఈ వేతన స్కేళ్ళు అందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులలో, స్థానిక సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వ సహాయం పొందుతున్న ఎయిడెడ్ సంస్థలలో పని చేయనున్న ఉద్యోగులకు, ఎయిడెడ్ పాలిటెక్నిక్ ఉద్యోగులకు మరియు వర్క్‌ఛార్జెడ్ ఉద్యోగులకు వర్తిస్తాయి.

**ఆప్షన్ కోరుకొను విధానం :**

1-7-2008 నాటికి ఉద్యోగంలో ఉండి, రెగ్యులర్ స్కేల్‌లో వేతనం పొందే ఉద్యోగులందరూ 2010 వేతన సవరణ స్కేళ్ళలో కొత్త వేతనం పొందవచ్చును. అందుకుగాను వారు ఆప్షన్ ఫారాలు 3 సెట్లు పూర్తి చేసి తమపై అధికారికి (డ్రాయింగ్ ఆఫీసర్‌కు) సమర్పించవలెను. 1-7-2008వ తేదీకి గాని ఆ తరువాత వచ్చే ఇంక్రిమెంటు తేదీకిగాని, ఆప్షన్ ఇవ్వలెను. ఆప్షన్ తేదీ ఎట్టి పరిస్థితులలోను 30-6-2009 తర్వాత ఉండకూడదు. ఈ జి.ఓ. గెజిట్‌లో ప్రచురింపబడిన 6 నెలలోపు ఆప్షన్ ఫారాలను సమర్పించవలెను. ఒకవేళ ఎవరైనా ఆప్షన్ ఫారాలను 6 నెలలలో సమర్పించనట్లయితే వారు 1-7-2008 తేదీ నుండి కొత్త స్కేళ్ళలోనికి వచ్చినట్లుగా భావించి నూతన వేతన స్కేళ్ళలో వేతన స్థిరీకరణ జరుగుతుంది. ఒకవేళ ఎవరైనా ఉద్యోగి నూతన స్కేళ్ళలోనికి రావడానికి ఇష్టపడక 2005 వేతన స్కేళ్ళలోనే కొనసాగటానికి నిర్ణయించుకొని, ఆ విధంగా సంబంధిత అధికారికి వ్రాత పూర్వకంగా తెలియజేస్తే అతను 2005 వేతన స్కేళ్ళలోనే కొనసాగింపబడతాడు. అయితే వారి మధ్యంతర భృతి రికవరీ చేయబడుతుంది.

ఒకసారి ఆప్షన్ కోరుకున్న తరువాత మరల మార్చటానికి వీలుపడదు. అయితే ఏ కారణం చేతనైనా ప్రభుత్వం కాని, సంబంధిత అధికారిగాని అతని గత వేతనంలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లయితే తదనుగుణంగా ఆప్షన్ మరల కోరుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే వేతనాన్ని మారుస్తూ ఉత్తర్వులు వెలువడిన నెలరోజుల లోపుగానే మరల ఆప్షన్ యివ్వాలి.

1-7-2008 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కూడా ఈ ఉత్తర్వులను ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించిన 6 నెలలోలోపు ఆప్షన్ ఇవ్వవచ్చును. 1-7-2008 తరువాత సర్వీసులో ఉండి మరణించిన ఉద్యోగులకు సంబంధించి, ఆప్షన్ ఫారాలను వారి చట్టబద్ధ వారసులు (Legal heirs) సమర్పించవచ్చును.

1-7-2008 ఇంక్రిమెంటు తేదీగా కలవారు రెండు విధాలుగా ఆప్షన్ ఇవ్వవచ్చును. 1-7-2008 తేదీనాడు వారికి పాత స్కేళ్లలో వచ్చే ఇంక్రిమెంటును తీసుకొనిగాని, తీసుకోకుండాగాని ఆప్షన్ ఇచ్చే అవకాశం ఉన్నది. 1-7-2008 నుండి వారికి వచ్చే ఇంక్రిమెంటును పాత స్కేళ్ళలోనే తీసుకొని ఆ మూలవేతనంపై వేతన స్థిరీకరణ జరిగితే వారికి కొత్త స్కేళ్ళలో తదుపరి ఇంక్రిమెంటు 1-7-2009 వస్తుంది. 1-7-2008న పాత స్కేలులో ఇంక్రిమెంటు తీసుకోకుండా కొత్త స్కేలులో వేతన స్థిరీకరణ జరిగితే క్రొత్త స్కేలులో ఇంక్రిమెంటు 1-7-2008న వస్తుంది.

**వేతన స్థిరీకరణ చేయు విధానం :**

2005 వేతన స్కేలులో 1-7-2008 నాటికి పొందుతున్న మూల వేతనానికి వేతన సవరణ ప్రయోజనం 39% మరియు ఆనాటి కరువు

భత్యం 42.39% కలిపివచ్చిన మొత్తాన్ని 2010 వేతన స్కేలులోని స్టేజిలోనికి సరిచేసి వేతన స్థిరీకరణ చేయడం జరుగుతుంది. తమ స్కేలులో గరిష్ఠ వేతనానికి చేరుకొన్న ఉద్యోగులకు మూడు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు ఇవ్వబడతాయి. ఇవి అన్ని విధాలుగా, అన్ని ప్రయోజనాలకు సాధారణ ఇంక్రిమెంట్లవలెనే వర్తిస్తాయి.

ఏ ఉద్యోగి అయినా మూడు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు పాత స్కేలులోనే పొందితే, వారు చివరి ఇంక్రిమెంటు పొందిన ఒక సంవత్సరం పూర్తయిన తరువాత కొత్త స్కేలులో ఇంక్రిమెంటు పొందుతారు. ఒకవేళ పాత స్కేలులో 3 స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు పూర్తయి 1-7-2008 నాటికి ఒక సంవత్సరం దాటిపోతే వారికి 1-7-2008న కొత్త స్కేలులో ఇంక్రిమెంటు వస్తుంది.

వేతన స్థిరీకరణ కొరకు వచ్చిన మొత్తము ఆ వేతన స్కేలులోని కనిష్ఠ వేతనము కంటె తక్కువగా వుంటే వారిని కనిష్ఠ వేతనంలో నిర్ణయించాలి. కొత్త వేతన స్కేలులో వేతన స్థిరీకరణ జరిపిన తరువాత వచ్చిన మొత్తము జీతభత్యములు వేతన స్థిరీకరణ ముందునాటి జీతభత్యముల కంటె తక్కువగా ఉంటే, తక్కువగా ఉన్న మొత్తమును వ్యక్తిగత వేతనంగా ఉంచుతారు. తదుపరి ఇంక్రిమెంట్లలో అది సర్దుబాటు చేయబడుతుంది.

1-7-2008 నాటికి సెలవులోగాని సస్పెన్షన్‌లోగాని ఉన్నట్లయితే తిరిగి విధులలో చేరిన నాటి నుండి ఆర్థిక ప్రయోజనం కల్పిస్తూ, వేతన స్థిరీకరణ చేయబడును. రీ ఇన్‌స్టేట్‌మెంట్ పొందిన ఉద్యోగి, ఆ తేదీనుండి మాత్రమే వేతన సవరణ స్కేలులోనికి వచ్చినట్లుగా పరిగణింపవలెను.

వేతన స్థిరీకరణ సూత్రాలు అఫీషియేటింగ్, సబ్‌స్టాంటివ్, టెంపరరీ పోస్టులన్నీటికీ వర్తించును.

2010 వేతన స్కేళ్లలోనికి ఆప్షన్ కోరుకునేనాటికి క్యుములేటివ్ ఎఫెక్టుతో ఇంక్రిమెంట్లు నిలిపివేసిన ఉద్యోగికి 2010 వేతన స్కేళ్ళలో అతను ఏ తేదీని ఆప్షన్ కోరుకుంటున్నాడో (1-7-2008 లేదా ఇంక్రిమెంట్ తేదీ) ఆ తేదీకి అతని ప్రిజంప్టివ్ పే ఆధారంగా వేతన స్థిరీకరణ చేయాలి.

ప్రమోషన్ పొందిన ఉద్యోగి అఫీషియేటింగ్ పోస్టులో 2010 వేతన సవరణ స్కేళ్ళలో జరిగిన వేతన స్థిరీకరణ క్రింది పోస్టులో అంటే సబ్‌స్టాంటివ్ పోస్టులో జరిగిన వేతన స్థిరీకరణతో సమానమైనా లేదా తక్కువగానున్న పైపోస్టులో (అఫిషియేటింగ్) పైస్టేజిలో వేతన స్థిరీకరణ చేయాలి.

1-7-2008 నాటికి తగిన ఖాళీలు లేనందున రివర్టు చేయబడి 30-6-2009 లోగా తిరిగి పదోన్నతి పొందినవారికి 2010 వేతన స్కేళ్ళలో హయ్యర్ కేటగిరీ పోస్టులేని వేతన స్థిరీకరణ చేయాలి. సబ్ స్టాంటివ్ పోస్టులోని వేతన స్థిరీకరణలో సమానంగాని, తక్కువగా అయితే హయ్యర్ కేటగిరీ పోస్టులో తదుపరి ఇంక్రిమెంట్లు రూల్(7) ప్రకారం అనుమతిస్తారు. తిరిగి పదోన్నతి పొందిన తేదీనుండి మాత్రమే ఆర్థిక ప్రయోజనాన్ని అనుమతిస్తారు.

**స్టెప్ అప్ :**

1-7-2008 తేదీకి 2005 వేతన స్కేలులో ఒక ఉద్యోగి తన జూనియర్ కంటె తక్కువ వేతనాన్ని పొందుతున్నట్లయితే జూనియర్ వేతనంతో సమానంగా సీనియర్ వేతనాన్ని నిర్ణయించి తదుపరి 2010 వేతన స్కేలులో వేతన స్థిరీకరణ చేయవలెను.

1-7-2008 నాటికి ఆ విధంగా జూనియర్ వేతనంతో సమాన స్థాయికి సీనియర్ వేతనాన్ని తీసుకువచ్చిన తర్వాత సీనియర్ ఇంక్రిమెంట్ తేదీకన్నా జూనియర్ ఇంక్రిమెంట్ తేదీ ముందుగా వచ్చునట్లయితే, సీనియర్ ఇంక్రిమెంట్ తేదీని కూడా జూనియర్ ఇంక్రమెంట్ తేదీకి మార్చవలెను. తరువాత సంవత్సరాలలో కూడా ఆ ఇంక్రిమెంట్ తేదీయే కొనసాగుతుంది.

**స్టెప్‌అప్ చేయుటకు షరతులు :**

1) స్టెప్ అప్ చేయాలంటే సీనియర్, జూనియర్‌లు ఇరువురూ ఒకే పోస్టులో ఒకే స్కేలులో పనిచేస్తూ ఉండాలి.
2) ఇద్దరూ ఒకే కేటగిరిలో పదోన్నతి పొందియుండాలి. పదోన్నతి పొందకముందు సీనియర్ వేతనం జూనియర్ కంటె ఎక్కువగాగాని, సమానంగా యుండాలి.
3) పదోన్నతి పొందిన తర్వాత జూనియర్ వేతనం అధికంగా ఉండాలి.
4) అప్రయత్న పదోన్నత పథకం అమలు వలన వేతనంలో ఏర్పడిన అసంగతం అయినచో స్టెప్‌అప్ చేయవచ్చు.

**సూచన :** అప్రెంటీస్ ఉపాధ్యాయులు ఏప్రిల్ నెలలో నోషనల్ ఇంక్రిమెంట్లు తీసుకున్న తదుపరి 1-7-2008 నాటికి వచ్చిన మూల వేతనంపై ఆప్షన్ యిచ్చి, 2010 వేతన సవరణ స్కేళ్ళలో వేతన స్థిరీకరణ చేయించుకొనుట మంచిది.


చదవండి ! చదివించండి ! !

ఉపాధ్యాయ

ఏ.పి.టి.ఎఫ్. అధికార మాసపత్రిక

సంవత్సరం చందా : రు. 70-00
5 సంవత్సరాల చందా : రు. 300-00

చందాలు పంపవలసిన చిరునామా :

మేనేజరు, 'ఉపాధ్యాయ', సింగరాజు భవన్,
విష్ణువర్ధనరావువీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.


**2010 పి.ఆర్.సి.లో ఉపాధ్యాయుల స్కేళ్ళు**

| | |
|---|---|
| ఎస్.జి.టి. తత్సమాన కేడర్లు | **10900-300-11200-330-12190-360-13270-390-14440-420-15700-450-17050-490-18520-530-20110-570-21820-610-23650-650-25600-700- 27700-750-29950-800-31550 (40).** |
| స్కూల్ అసిస్టెంట్ తత్సమాన కేడర్లు | **14860-420-15700-450-17050-490-18520-530-20110-570-21820-610-23650-650-25600-700-27700-750-29950-800-32350-850-34900-900-37600-970-39540 (38).** |
| ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు | **18030-490-18520-530-20110-570-21820-610-23650-650-25600-700-27700-750-29950-800-32350-850-34900-900-37600-970-40510-1040-43630 (35).** |
| మండల విద్యాధికారులు | **16150-450-17050-490-18520-530-20110-570-21820-610-23650-650-25600-700-27700-750-29950-800-32350-850-34900-900-37600-970-40510-1040-42590 (38)** |